# Anjaneya Dandakam Lyrics in Telugu PDF

శ్రీ ఆఞ్జనేయం ప్రసన్నాఞ్జనేయం

ప్రభాదివ్యకాయం ప్రకీర్తి ప్రదాయం

భజే వాయుపుత్రం భజే వాలగాత్రం భజేహం పవిత్రం

భజే సూర్యమిత్రం భజే రుద్రరూపం

భజే బ్రహ్మతేజం బటఞ్చున్ ప్రభాతమ్బు

సాయన్త్రమున్ నీనామసఙ్కీర్తనల్ జేసి

నీ రూపు వర్ణిఞ్చి నీమీద నే దణ్డకం బొక్కటిన్ జేయ

నీ మూర్తిగావిఞ్చి నీసున్దరం బెఞ్చి నీ దాసదాసుణ్డవై

రామభక్తుణ్డనై నిన్ను నేగొల్చెదన్

నీ కటాక్షమ్బునన్ జూచితే వేడుకల్ చేసితే

నా మొరాలిఞ్చితే నన్ను రక్షిఞ్చితే

అఞ్జనాదేవి గర్భాన్వయా దేవ

నిన్నెఞ్చ నేనెన్తవాడన్

దయాశాలివై జూచియున్ దాతవై బ్రోచియున్

దగ్గరన్ నిల్చియున్ దొల్లి సుగ్రీవుకున్-మన్త్రివై

స్వామి కార్యార్థమై యేగి

శ్రీరామ సౌమిత్రులం జూచి వారిన్విచారిఞ్చి

సర్వేశు బూజిఞ్చి యబ్భానుజం బణ్టు గావిఞ్చి

వాలినిన్ జమ్పిఞ్చి కాకుత్థ్స తిలకున్ కృపాదృష్టి వీక్షిఞ్చి

కిష్కిన్ధకేతేఞ్చి శ్రీరామ కార్యార్థమై లఙ్క కేతేఞ్చియున్

లఙ్కిణిన్ జమ్పియున్ లఙ్కనున్ గాల్చియున్

యభ్భూమిజం జూచి యానన్దముప్పొఙ్గి యాయుఙ్గరమ్బిచ్చి

యారత్నమున్ దేచ్చి శ్రీరామునకున్నిచ్చి సన్తోషమున్‌జేసి

సుగ్రీవునిన్ యఙ్గదున్ జామ్బవన్తు న్నలున్నీలులన్ గూడి

యాసేతువున్ దాటి వానరుల్‍మూకలై పెన్మూకలై

యాదైత్యులన్ ద్రుఞ్చగా రావణుణ్డన్త కాలాగ్ని రుద్రుణ్డుగా వచ్చి

బ్రహ్మాణ్డమైనట్టి యా శక్తినిన్‍వైచి యాలక్షణున్ మూర్ఛనొన్దిమ్పగానప్పుడే నీవు

సఞ్జీవినినేదచ్చి సౌమిత్రికిన్నిచ్చి ప్రాణమ్ము రక్షిమ్పగా

కుమ్భకర్ణాదుల న్వీరులం బోర శ్రీరామ బాణాగ్ని

వారన్దరిన్ రావణున్ జమ్పగా నన్త లోకమ్ము లానన్దమై యుణ్డ

నవ్వేలను న్విభీషణున్ వేడుకన్ దోడుకన్ వచ్చి పట్టాభిషేకమ్ము చేయిఞ్చి,

సీతామహాదేవినిన్ దేచ్చి శ్రీరాముకున్నిచ్చి,

యన్తన్నయోధ్యాపురినోజచ్చి పట్టాభిషేకమ్ము సంరమ్భమైయున్న

నీకన్న నాకేవ్వరున్ గూర్మి లేరఞ్చు మన్నిఞ్చి శ్రీరామభక్త ప్రశస్తమ్ముగా

నిన్ను సేవిఞ్చి నీ కీర్తనల్ చేసినన్ పాపముల్ాలబ్యునే భయములున్

దీరునే భాగ్యముల్ గల్గునే సామ్రాజ్యముల్ గల్గు సమ్పత్తులున్ కల్గునో

వానరాకార యోభక్త మన్దార యోపుణ్య సఞ్చార యోధీర యోవీర

నీవే సమస్తమ్ముగా నోప్పి యాతారక బ్రహ్మ మన్త్రమ్ము పఠియిఞ్చుచున్ స్థిరమ్ముగన్

వజ్రదేహమ్మునున్ దాల్చి శ్రీరామ శ్రీరామయఞ్చున్ మనఃపూతమైన ఏప్పుడున్ తప్పకన్

తలతునా జిహ్వాయన్దుణ్డి నీ దీర్ఘదేహమ్ము త్రైలోక్య సఞ్చారివై రామ

నామాఙ్కితధ్యానివై బ్రహ్మతేజమ్మునన్ రౌద్రనీజ్వాల

కల్లోల హావీర హనుమన్త ఓంకార శబ్దమ్ములన్ భూత ప్రేతమ్ములన్ బేన్

పిశాచమ్ములన్ శాకినీ ఢాకినీత్యాదులన్ గాలిదయ్యమ్ములన్

నీదు వాలమ్మునన్ జుట్టి నేలమ్బడం గోట్టి నీముష్టి ఘాతమ్ములన్

బాహుదణ్డమ్ములన్ రోమఖణ్డమ్ములన్ ద్రుఞ్చి కాలాగ్ని

రుద్రుణ్డవై నీవు బ్రహ్మప్రభాభాసితమ్భైన నీదివ్య తేజమ్మునున్ జూచి

రారోరి నాముద్దు నరసింహ యన్ుచన్ దయాదృష్టి

వీక్షిఞ్చి నన్నేలు నాస్వామియో యాఞ్జనేయా

నమస్తే సదా బ్రహ్మచారీ

నమస్తే నమోవాయుపుత్రా నమస్తే నమః

Text Source vignanam.org
PDF file is generated [ October 11, 2015 ] at Stotram Website